బజాజ్ నుంచి కొత్త పల్సర్ పి150

హైదరాబాద్ : బజాజ్ ఆటో కొత్తగా పల్సర్ పి150ని ఆవిష్కరించినట్లు ప్రకటించింది. నూతనంగా తయారు చేసిన ఈ బైకు సింగిల్ డిస్క్, ట్విన్ డిస్కు వర్షన్లలో లభిస్తుందని ఆ కంపెనీ తెలిపింది. హైదరాబాద్ ఎక్స్‌షోరూం వద్ద ట్విన్ డిస్క్ ధరను రూ.1,19,782గా, సింగిల్ డిస్క్ ధరను రూ.1,16,781గా నిర్ణయించినట్లు వెల్లడించింది. ఐదు రంగుల్లో లభించే ఈ వాహనాలను బుధవారం నుంచి హైదరాబాద్ మార్కెట్‌లో అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది.

IN THE COURT OF THE MACT CUM CIEF JUDGE, CITY CIVIL COURT AT :: HYDERABAD.
O.P.No.1378 OF 2021
BETWEEN :
N.Krishna ...Petitioner
AND
T.S.R.T.C ...Respondents
To,
V.Krishnaiah, S/o. V.Hanmanthu Aged major,Occ:Driver of Bus R/o. Mannanoor, Wanaparthy Mahabubnagar District 509208.
...Respondent No.3.
Please take notice that the Petitioners have filed the above O.P. for compensation for the injuries sustained by the petitioner in a road accide caused by Your driver of the Bus bearing No. AP28Z-6083 on 11.02.2021 The said O.P. is posted to **12.01.2023** at **10.30** AM for your appearance and counter. Kindly make it convenient to be present on the said date before t Hon'ble Court by 10.30 AM in person or through your counsel.
Hence this notice.
BY ORDER OF THE COURT
M. VIJAY REDDY
Advocate
2-2-647/A/58, Saibabanagar, Shivam Road, Bagh Amberpet, Hyderabad. Ph.:7673904549

IN THE COURT OF THE MACT CUM II ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT :HYDERABAD
O.P.No. 71 OF 2022
BETWEEN :
C.N.Salamma and another ...Petitioner
AND
United Metal Industries ...Respondent:
To,
United Metal Industries rep.by G. Arvind Reddy Owner of Tipper Lorry No. TS 08 UJ 0650 R/o. Shop No. 3-3-45/5/G/P-51 and 52,Turkapally, Shamirpet, Medchal- Malkajgiri District, Telangana
...Responder
Please take notice that the Petitioners have filed the above O.P. for compensation for the death of the C.N.Gopal S/o C.N.Eswaraiah who died a road accident caused by Your Tipper Lorry bearing No.TS-08UJ-0650 on 31.12.2021. The said O.P. is posted to **10.01.2023** at **10.30** AM for your appearance and counter. Kindly make it convenient to be present on the said date before this Hon'ble Court by 10.30 AM in person or through yoi counsels. Otherwise the matter will be decided in your absence
Hence this notice.
BY ORDER OF THE COURT
M. VIJAY REDDY
Advocate
2-2-647/A/58, Saibabanagar, Shivam Road, Bagh Amberpet, Hyderabad. Ph.:7673904549

IN THE COURT OF THE HON'BLE XI ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT, AT :: HYDERABAD
E.P.No. 209 OF 2017
IN
OS.No. 593 OF 2014
Between:
Bahadur Singh ... Decree Holder
AND
1.R.Laxman Raju
2. R. Ramakrishna
... Judgment Debtors
JDR No. I Mr R.Laxman Raju S/o. Late R Janardhan, aged about 45 years, Occ: Business R/o. 18-9-9/41/1A, Chandrayanagutta, Keshavagiri, Hyderabad.
JDR No. 2. Mr R. Ramakrishna, S/o. Late R Janardhan, aged about 45 years, Occ: Business R/o. 18-9-9/41/1A, Chandrayanagutta, Keshavagiri, Hyderabad.
... Judgment Debtors
TO WHOMSOEVER IT MAY COCERN
In the above stated EP, the below mentioned property is brought for sale to realize the decreed amount of Rs.17,70,665/- with accrued subsequent interest, suit cost, cost incurred for sale. Auction is going to be held on 30.12.2022 before the Court of Hon'ble XI Addl Chief Judge, City Civil Court, Hyderabad , at 10.30 A.M. therefore whomever is interested in purchasing the property can attend and participate in Bid which is opened to one and all.
SCHEDULE OF PROPERTY BELONG TO JRD NO. 1 R.LAXMAN RAJU & JDR NO. 2 R. RAMAKRISHNA.
All that the H No.18-9-9/41/1/A, admeasuring 150.00 sq Yds, situated at Chandrayangutta, Bandlaguda Mandal, Hyderabad together with the rooms thereon.
Boundaries NORTH : Neighbor s House South By :H No. 18-9-9/41/1 East by : Road & West By: Neighbor's House
The terms and conditions of the sale may be ascertained from the bailiff of the said court.
"BY THE ORDER OF THE COURT "
K. Kranthi Kumar
A. Bhasker Rao
Ms M Ramya
Advocates for DHR,
H.No. 1-7-681/83, Ramnagar, Hyderabad.

బిజెపిని ఎదుర్కోవాలంటే

రాష్ట్రాలవారీగా ఏకీకృతం తప్పదు

- సాయుధ పోరాటాన్ని మత పోరాటంగా వక్రీకరిస్తున్న బిజెపి
- రాష్ట్రాల పరిపాలన వ్యవహారాల్లో గవర్నర్ల పెత్తనం
- బిఆర్ఎస్ వైఖర్ని బట్టి నిర్ణయం
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజావ్యతిరేక, మతతత్వ బిజెపిని ఎదుర్కోవాలంటే రాష్ట్రాల వారీగా రాజకీయ పార్టీల ఏకీకృతం తప్పదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో బిజెపికి చరిత్ర లేదని, కానీ ఆ పోరాటాన్ని మత పోరాటంగా వక్రీకరించేందుకు యత్నిస్తోందని విమర్శించారు. యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని అమృతవనం రిసార్ట్స్‌లో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం పోరాటంగా బిజెపి ప్రచారం చేయడంపై ఇంతకంటే అమానుషం మరొకటి లేదన్నారు. నిజాం అరాచక రాచరిక పాలనకు వ్యతిరేకంగా మొట్టమొదట ఉద్యమాన్ని నిర్వహించింది ముస్లిము యువకుడు బందగీ అని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిలో అత్యధికులు ముస్లిములే ఉన్నారని స్పష్టం చేశారు. బిజెపి మతోన్మాద కుట్రలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని విద్యావ్యవస్థను గుప్పెట్లోకి తీసుకోవాలని కేంద్రంలోని బిజెపి యత్నిస్తుందని విమర్శించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని సర్కారియా కమిషన్ నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు.

బిజెపి విధానాలపై ఆయా రాష్ట్రాల్లో గొంతెత్తే పార్టీలతో కలిసి పోరాడుతామని స్పష్టం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపికి వ్యతిరేకంగా ఆయా రాష్ట్రాల్లో ఉద్యమించే రాజకీయ పార్టీలతో సిపిఎం సర్దుబాటు ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్‌లో అంతర్గత తగాదాల వల్లే రాష్ట్రంలో బిజెపిని ఓడించే శక్తి కోల్పోతుందన్నారు. ఆ పార్టీ సమీక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వామపక్షాలు మినహా మిగతా అన్ని పార్టీలూ బిజెపికి దాసోహమంటున్నాయని విమర్శించారు. ఎపి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బిజెపికి సరెండర్ అయ్యారన్నారు.

సిఎం కెసిఆర్ బిఆర్ఎస్‌ను స్థాపించడాన్ని స్వాగతించాల్సిన అంశమేనని, కానీ బిజెపికి వ్యతిరేకంగా నికరంగా పోరాడాలని హితవు పలికారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మునుగోడులో బిజెపి ప్రమాదాన్ని అరికట్టడం కోసమే మద్దతిచ్చాం కానీ బిఆర్ఎస్ విధానాలను సమర్థిస్తూ కాదని తెలిపారు. .దళితబంధు, ఇంటి నిర్మాణాలకు రూ.మూడు లక్షల విషయంలో రాజకీయ జోక్యం ఉండరాదని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని కోరారు. దేశ రాజకీయాల్లో వచ్చే ఎన్నికల్లో వామపక్షాలు విలక్షణ పాత్ర పోషించబోతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీసభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ తదితరులు ఉన్నారు.

వైశాలి కిడ్నాప్ కేసులో వీడని ఉత్కంఠ

నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రేమించిన యువతికి మరొకరితో పెళ్లి నిశ్చయం అవుతుందన్న కక్షతో ఆమెను కిడ్నాప్ చేసిన నవీన్‌రెడ్డిని గోవాలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కాగా అతన్ని చెన్నై కోర్టులో హాజరుపరచడంతో మంగళవారం రాత్రి నుంచి ఉత్కంఠ నెలకొంది. నవీన్‌రెడ్డి మొబైల్ లోకేషన్ ఆధారంగా అతను గోవాలో ఉన్నట్టు గుర్తించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని బుధవారం హైదరాబాద్‌కు తీసుకొచ్చి విచారిస్తున్నారు. కాగా ఇప్పటికే రిమాండ్‌లో ఉన్న 32 మందిలో నాగారం బాను ప్రకాష్, రాథోడ్ సాయినాధ్, గానికి ప్రసాద్, కోతి హరి, బోని విస్వేశ్వర్‌ను కస్టడీ కోరుతూ మంగళవారం పోలీసులు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. బుధవారం విచారించిన న్యాయమూర్తి వారి కస్టడీ పిటిషన్ వాయిదా వేశారు. కాగా, ఈ కేసులో ప్రధాన నిందితులైన చంద్రశేఖర్, ప్రవీణ్, ప్రకాశ్, మహేశ్, యస్వంత్‌లను కోర్టులో హాజరు పరిచారు. దాంతో రిమాండ్‌కు చేరిన నిందితుల సంఖ్య 37కి చేరింది. నవీన్‌రెడ్డికి ప్రధాన అనుచరుడైన మహమ్మద్ వాజిద్ రుమెన్ పరారీలో ఉన్నారు. కాగా, నవీన్‌రెడ్డిని నేడు కోర్టులో హాజరుపరచనున్నట్టు తెలుస్తోంది.

కలుషిత నీరు తాగి ఇద్దరు మృతి

- ముగ్గురు చిన్నారుల పరిస్థితి విషమం
- రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో జలమండలి అధికారుల నిర్లక్ష్యం.. ఇద్దరి ప్రాణాలను బలి తీసుకుంది. తాగునీటి పైప్‌లైన్‌లో కలుషిత జలాలు సరఫరా కావడంతో ఆ నీరు తాగి ఇద్దరు మృతి చెందారు. మరో ముగ్గురు చిన్నారులు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉడంగడ్డ, మైలార్‌దేవ్‌పల్లిలో ఎనిమిది రోజులుగా తాగునీటి సరఫరాలో కలుషిత జలాలు కలిసి వస్తున్నాయి ఈ విషయం జలమండలి అధికారులకు చెప్పినా వారు పట్టించుకోలేదు. అయితే నాలుగు రోజులుగా మైలార్‌దేవ్‌పల్లికి చెందిన మొహ్మద్ ఖైసర్(32), ఆఫ్రీన్ సుల్తానా (22) తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ మొహ్మద్ ఖైసర్ మంగళవారం మృతిచెందగా, ఆఫ్రీన్ సుల్తానా బుధవారం మృతి చెందారు. మరోవైపు చిన్నారులు ఇత్తెషాముద్దీన్, ఇఖ్రాబేగం, మృతులు ఆఫ్రీన్ సుల్తానా కూతురు ఫైజాబేగం(6నెలలు) పరిస్థితి విషమంగా ఉంది. కలుషిత నీటిని తాగడం వల్లే వారు మృతి చెందారని వారి కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసినప్పుడే స్పందించి ఉంటే ఇంతటి ఘోరం జరిగేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జలమండలి డిజిఎం జమిల్, మైలార్‌దేవ్‌పల్లి తహసీల్దార్ చంద్రశేఖర్‌గౌడ్‌ను వివరణ కోరగా.. మైలార్‌దేవ్‌పల్లిలో సరఫరా అవుతున్న తాగునీటిని ల్యాబ్‌కు పంపించి పూర్తిస్థాయిలో పరీక్షిస్తున్నట్టు తెలిపారు. ప్రతిరోజూ లైన్‌మెన్ నీటిని పరిశీలిస్తున్నారని, ఎక్కడా లీకేజీలు లేవని చెప్పారు. కాగా, ల్యాబ్ నివేదిక ఆధారంగానే కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయా లేదా అనే విషయం బయటకు వస్తుందని చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని తెలిపారు.

కార్పొరేట్ల ఒత్తిడి మేరకే ప్రయివేటు 'వర్సిటీ'లు

- విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి
- అందరికీ విద్య అందాలన్నదే మా ధ్యేయం
- మహాసభలో ఎస్ఎఫ్ఐ జాతీయ నాయకులు ధీప్సితా ధర్, దీనిత్ టెండా, నితీష్

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

దేశంలోని యూనివర్సిటీలు, విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జాతీయ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభ వేదికైన హైదరాబాద్‌లోని మల్లు స్వరాజ్యం నగర్ (ఒయులోని ఠాగూర్ ఆడిటోరియం)లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలిండియా ఉపాధ్యక్షులు ధీప్సితాధర్, దీనిత్‌డెంటా, జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు నితీశ్ నారాయణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.నాగరాజు, ఆర్ఎల్.మూర్తి మీడియాతో మాట్లాడారు. మెడికల్, ఇంజినీరింగ్, యూనివర్సిటీల్లో సీట్ల భర్తీ కోసం దేశవ్యాప్తంగా ఒకే కామన్ ఎంట్రెన్స్‌లో భాగంగా తీసుకొచ్చిన నీట్, జెఇఇ, సియుఇటిలను వ్యతిరేకిస్తున్నామని నొక్కి చెప్పారు. దీనివల్ల చాలామంది పిల్లలు ఆత్మహత్య చేసుకుంటున్నారని తమిళనాడు ఘటనలను ఉదహరించారు. కార్మికులు, రైతులు, పేదల పిల్లలను ఉన్నత చదువులకు దూరం చేసే కుట్ర దీని వెనుక దాగి ఉన్నదని విమర్శించారు. రాజస్థాన్‌లోని కోట అనే చిన్న ప్రాంతంలో నీట్ శిక్షణ పేరుతో కోచింగ్ సెంటర్ల మాఫియా బుసలు కొడుతోందన్నారు. లక్షలాది రూపాయలు పెట్టి పేదల పిల్లలు అక్కడ ఎలా శిక్షణ తీసుకోగలుగుతారని ప్రశ్నించారు. ముఖ్యంగా గ్రామీణ పిల్లలంతా స్థానిక భాషల్లో, ఉన్నత వర్గాల వారి పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదువుతున్నారని చెప్పారు. బాగా చదివే విద్యార్థులు సైతం సీట్లు పొందని పరిస్థితులు తలెత్తుతున్నాయని పలు ఉదాహరణలు వివరించారు. 18 ఏండ్లకే విద్యార్థులు తమ ఓటు హక్కుతో ప్రధాని, సిఎం, మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలను ఎన్నుకుంటున్నారని, అలాంటిది విద్యాసంస్థల్లో ప్రజాస్వామిక వాతావరణ ఎందుకు ఉండరాదని ప్రశ్నించారు. విద్యార్థి సంఘాల ఎన్నికలను నిర్వహించాలనే డిమాండ్‌తో తాము ముందుకు వెళ్లబోతున్నామని తెలిపారు. ప్రయివేటు యూనివర్సిటీలు, కళాశాలల్లోకి విద్యార్థి సంఘాలను అనుమతించకపోవడం దారుణమన్నారు. బిర్లా, టాటా తదితర కార్పొరేట్ విద్యాసంస్థల సూచనల మేరకే నూతన విద్యావిధానంలో ప్రయివేటు వర్సిటీలు, కళాశాల్లోకి అనుమతించొద్దనే నిబంధనను పొందుపర్చారని విమర్శించారు. పశ్చిమబెంగాల్‌లోని విశ్వభారతి విశ్వవిద్యాలయంలో ఎన్ఇపికి వ్యతిరేకంగా 20 రోజులపాటు ఆందోళనలు చేసిన విద్యార్థులను సస్పెండ్ చేయడం దారుణమన్నారు. విద్యార్థులకు ప్రశ్నించే హక్కులేదా? అని నిలదీశారు. మోడీ హయాంలో దేశంలో విద్యావిధానంపైనే దాడి జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుకు వ్యతిరేకంగా మహాసభలో తీర్మానించామని, కేంద్ర ప్రభుత్వం దాన్ని వెనక్కి తీసుకునే వరకూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. మహాసభలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ మరో తీర్మానం చేశామన్నారు. సహృద్భావ వాతావరణంలో రష్యా, ఉక్రెయిన్ దేశాలు ముందుకొచ్చి యుద్ధానికి ముగింపు పలకాలని కోరారు. ఆ రెండు దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని సాకుగా తీసుకుని నాటో దళాలు ఆయా ప్రాంతాల్లో విస్తరించే దిశగా ముందుకెళ్తున్న విషయాన్ని పసిగట్టాలని సూచించారు. ఎన్ఇపికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

సిల్వర్ జూబ్లిలో పాల్గొన్న ముఖ్యఅతిథులు

ఘనంగా నారాయణమ్మ కాలేజీ

సిల్వర్ జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి - హైదరాబాద్

ప్రముఖ విద్యా సంస్థ అయినా జి నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 13వ తేదీన "సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్"ను ఘనంగా నిర్వహించారు. యాజమాన్యాన్ని ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని వివిధ క్లబ్స్ కన్వీనర్స్‌ను, ప్రెసిడెంట్స్‌ను, ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులను, యాజమాన్యం వారి సేవలకుగాను కతజ్ఞతలతో మెమెంటోలు, సర్టిఫికెట్స్ డిస్ట్రిబ్యూట్ చేశారు. సాయంత్రం ఏర్పాటు చేసిన మ్యూజికల్ నైట్‌లో సింగర్స్ శ్రీ చరణ్, సుధాషు, జిఎన్ఐటిఎస్ సింగర్స్ శివాని, శ్రీలక్ష్మి, సాధనప్రియ తమ గాత్రంతో సందడి చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పి సుబ్బారెడ్డి, వైస్ చైర్ పర్సన్ జి శ్రీ విద్యా రెడ్డి, జిపిఆర్ చారిటీ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ జి రాఘవ రెడ్డి, జిపిఆర్ చారిటీ ట్రస్టీ జి.ఏకాంబర రెడ్డి, ప్రిన్సిపల్ కె రమేష్ రెడ్డి, వివిధ విభాగాల హెచ్‌ఓడిలు, అధ్యాపక, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సెలబ్రేషన్స్‌లో భాగంగా బుధవారం అడిషనల్ డిసిపి (షీ టీమ్స్, భరోసా, హైదరాబాద్) శిరీష రాఘవేంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసారు. అందులో భాగంగా మహిళల సంరక్షణ, భద్రత గురించి విద్యార్థులకు వివిధ సూచనలు చేశారు.

మూడు దశల్లో ఆర్అండ్‌బి టెండర్లు

- నాలుగు వేల కి.మీ రోడ్లకు మరమ్మతులు
- వచ్చే ఏడాది 'మే' నాటికి పూర్తి
- వర్కింగ్ ఏజెన్సీల నిరాసక్తత

నాలుగు నెలల క్రితం వరదలకు దెబ్బతిన్న రోడ్డు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వరద ప్రభావిత జిల్లాల్లో రోడ్ల మరమ్మతుల ప్రక్రియను త్వరితగతిన చేపట్టేందుకు సర్కారు సమాయత్తమైంది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను ఇప్పటికే చేపట్టింది. మూడు దశల్లో పూర్తిచేయాలని నిర్ణయించింది. ఈనెల 12న తొలిదశ టెండర్లను పూర్తిచేసింది. ఈ సందర్భంగా 200 పనులకు టెండర్లు ఖరారు అయ్యాయి. వీటికి దాదాపు రూ. 600 కోట్ల మేర వ్యయం కానుంది. అలాగే గురువారం రెండోదశ టెండర్లకు చివరి తేదీగా నిర్ణయించారు. ఇకపోతే మూడో దశ ఈ నెల 20న జరగనుంది. రాష్ట్ర వాప్తంగా నాలుగునెలల క్రితం చోటుచేసుకున్న వరదలకుగాను 33 జిల్లాల్లో రోడ్లు దెబ్బతిన్నాయి. మొత్తం రాష్ట్రంలోని 27,734 కిలోమీటర్ల రోడ్డు నెట్‌వర్క్‌కుగాను, 4020 కిలోమీటర్ల మేరరోడ్లు ధ్వంసమైనట్టు అధికారులు గుర్తించారు. వీటికోసం యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలని సర్కారు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రోడ్ల కోసం రూ.1865 కోట్లు, కల్వర్టులు, బ్రిడ్జీల కోసం మరో రూ.635 కోట్లు కేటాయించారు. రోడ్ల నిర్మాణం, మరమ్మతుల కోసం 2022-23 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం రూ.1542 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. కాగా ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో వీటికితోడు అదనంగా మరో రూ. 700 కోట్ల మేర నిధులు మంజూరు చేసినట్టయింది. గత రెండు వారాలుగా దెబ్బతిన్న ఆయా రోడ్లకు మరమ్మతులు చేసేందుకు ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. అయితే ప్రభుత్వం గతంలో చేసిన పనులకే బిల్లులను చెల్లించకపోవడంతో ఇప్పుడు వర్కింగ్ ఏజెన్సీలు టెండర్లను దాఖలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లో పనులుచేసేందుకు కాంట్రాక్టర్లను బతిమిలాడుకోవాల్సి వస్తోంది.

ఈ నెల 20తో మూడు దశల టెండర్ల ప్రక్రియను పూర్తిచేసి ఈ నెలాఖరులోగా రోడ్ల మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టనున్నారు. 2023 చివరలో సాధారణ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ తరుణంలో ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చి రోడ్ల పనులను వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటోంది. వచ్చే సంవత్సరం మే నెల నాటికి మొత్తం అన్ని జిల్లాల్లో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు పక్కాగా జరిగేలా చూడాలని రోడ్లు, భవనాల శాఖ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. జిల్లాల్లో టెండర్లకు స్పందన లేదనే విషయమై రోడ్లు, భవనాల శాఖ గ్రామీణ రోడ్ల ఇంజినీర్ ఇన్ చీఫ్ రవీందర్‌రావును సంప్రదించగా 'టెండర్లకు స్పందన లేదనేది నిజం కాదు..వేస్తున్నారు. ఈనెల 12న ఒక దఫా పూర్తయ్యాయి. 15, 20 తేదీల్లో మిగతావి అవుతాయి. ఈ నెలాఖరులోగా అన్ని పనులకు టెండర్లను పూర్తిచేసి మరమ్మతులు చేపడతాం' అని చెప్పారు.

IN THE COURT OF ADDL. SMALL CAUSES JUDGE, SCCH-3 AT BENGALURU
M.V.C. No. 5547/2022
BETWEEN : 1. Smt. Ramalakshmamma, W/o late Babu, aged about 53 years,
2. Naresha, S/o Late Babu, Aged about 32 years,
Both are R/at No.1204/4, Ward No.6, Prasad Road, Near Kalikamba Temple, Srinivasapura Town, Srinivasapura Taluk, Kolar District. **...PETITIONERS**
AND : National Insurance Co. Ltd and Another
...RESPONDENTS
SUMMONS TO RESPONDENT NO. 2 UNDER ORDER V RULE 20 (1 A) OF CODE OF CIVIL PROCEDURE
Rajashekar Chennampalli,
S/o C.Venkatasubbaiah, Major in age, R/at Flat No.555, B.N. Reddy Nagar, Cherlapally, Medchal, Ghatkesar, Telangana State. Owner of the TATA Goods Carriage HMV bearing Reg. No. TS-08-UG-1145.
Whereas, the above named petitioners have instituted the above claim petition against you claiming compensation of Rs.30-00 Lakhs, due to death of deceased Naveen Kumar (who is son of petitioner No.1) on road accident on 13-08-2022 at about 4.30 am at Near Vibha Seeds, on NH44 Road, Moosapete Village, Mehaboobnagar District, Telangana State involving TATA goods Carriage HMV bearing Reg. No. TS-08-UG-1145.
Hence, you are hereby directed to appear before this Hon'ble court in person or by pleader duly instructed and able to answer question relating to the petition on such question **on 07th day of January 2023 at 11.00 a.m.** you must be prepared to produced on that day all the witnesses upon whose evidence and all document upon which you intend relay in support of your defense.
Take notice that, in default of your appearance on the day mentioned above, otherwise, your absence will be treated as Exparte and case would be proceeded exparte in your absence.
Given under the seal and Authority of the court on the 12th day of December 2022.
By order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bangalore.
Advocate for Petitioners :
M.V. SRINIVAS & G.N. ANIL
No.114, 1st Floor, Gandhibazar Circle, Basavanagudi, Bangalore-560004.

మహారాజశ్రీ కర్నూలు ఏడవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
M.V.O.P. No. 162/2022
ఉల్లిగడ్డల రాజేష్ ... అర్జీదారు
ఎదురు
గొల్లపూడి నాగ కిరణ్ వగైరా ... రెస్పాండెంట్లు
"3" వ రెస్పాండెంటుకు నోటీసులు
3) పి. తులసీరామ్ S/o. పి. హనుమంతు రావ్, ఇంటి నెం. 19-5-128-C, నంది ముస్లిగూడ, కిసాన్‌భాగ్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్ - 500 006. (డ్రైవరు)
పై నంబరు M.V.O.P. లో అర్జీదారు 7-4-2022వ తేదీన రోడ్డు ప్రమాదంలో తనకు జరిగిన గాయములకు నష్టపరిహారం రూ. 5,00,000/-లు అందుపైన ప్రమాదం జరిగిన రోజు నుండి 18% ప్రకారం వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదాఖలు చేసినాడు. ఇందులో "3"వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణలు ఉన్నా 19-12-2022వ తేదీ పగలు 10-30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.
కోర్టు వారి ఉత్తర్వు మేరకు
C.P. **మద్దిలేటి,**
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు

In the Court of II Addl. Junior Civil Judge Cum Spl. Mobile Court Kurnool.
O.S.No. 294/2020
Corporation Bank Kurnool Branch Rep By its Branch Manger ... Plaintiff
V/s.
P. Manjula Another ... Defendants
మొదటి ప్రతివాదికి సమను
To,
P. Manjula W/o. P. Vijay Kumar Reddy Hindu 55 Years Chinna Amudalapadu (V), Undavelli Mandal, Gadwal Dt.
R/o. Flat No. 303, Sri Sai Lakshmi Towers, Nachram, Uppal, Hyderabad.
పై కోర్టు నందు దావా తనకు రావలసిన లోన్ మొత్తం Rs. 5,96,714-00 లు ముందు వడ్డీ, ఇతర కోర్టు ఖర్చులు రాబట్టు కొనుటకు గాను మీపై దావా దాఖలు చేయడమైనది. సదరు దావా 1వ ప్రతివాది అయిన మీకు ఎటువంటి ఆక్షేపణలున్న యెడల 19-12-2022న ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా కాని లేదా వకీలు ద్వారా కాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవచ్చును. లేని యెడల మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.
పై కోర్టు ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 19-12-2022
ఇట్లు
జి. నాగశేషయ్య,
వాదిపరం అడ్వకేటు, కర్నూలు.

ప్రకటన
మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 196/2015 మరియు **I.A. No. 760/2015**
Between:
పెన్మెత్స శ్రీదేవి -వాది
మరియు
1. కోసూరి వరలక్ష్మి (died)
2. కునాధరాజు సత్యవతి
3. కలిదిండి సరోజిని
4. కుచ్చర్లపాటి వెంకట కృష్ణంరాజు
5. కోసూరి గంగరాజు, S/o. (లేటు) బలరామరాజు, వయస్సు 50 సంగలు, పురుషుడు, హిందు, H.No. 6-4-1/2, డి.కె.ఇన్‌క్లేవ్, జె.పి.యన్. నగర్, మియాపూర్, హైదరాబాదు - 500049.
6. సయ్యపురాజు లలిత, W/o. శ్రీనివాసమూర్తి రాజు, వయస్సు 48 సంగలు, హిందు, స్త్రీ, హౌస్‌వైఫ్, ప్లాట్ నెం. 10 & 11-E, గోతిక్స్‌పూరావైదా అపార్ట్‌మెంట్, ప్లాట్ నెం. 502, సింహపురి కాలనీ, డి.పి.యస్.రోడ్డు, Opp. VNR VJET SCL Gate రోడ్డు, భౌరామిపేట, హైదరాబాదు - 500043. -ప్రతివాదులు
పై నెంబరు దావాలో 5వ, 6వ ప్రతివాదులు అయిన మీరు కోర్టువారు ఎన్ని పర్యాయములుములు దావా సమన్లు పంపించిననూ మీరు తీసుకోకుండా తప్పించుకొని త్రిప్పి పంపుచున్నారు. అలాగే పై నెంబరు దావాలో కోర్టు వారు I.A. No. 760/2015 లో ఇన్‌జంక్షన్ పిటీషన్‌లో నోటీసులు కోర్టు వారు ఇవ్వగా మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా తప్పించుకొని తిరుగుచున్నారు. మీకు పై నెంబరు దావాలో కోర్టు వారు దావా సమన్లు, ఇన్‌జంక్షన్ పిటీషన్ తాలూకు నోటీసులు పేపరు ప్రకటన ద్వారా ఇప్పించమని ఆదేశించినందున మీకు అభ్యంతరాలు ఏమైన ఉన్న యెడల **ది. 30-12-2022వ తేదీ ఉదయం గంగ 10.30 నిగలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేయుదురని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
దశిక శేషగిరిరావు, సెల్: 9492918848
భీమవరం **కట్టా ప్రసాద్,** సెల్: 9346285989
ది.10-12-22 అడ్వకేట్స్, భీమవరం

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
ప్రాంతీయ కార్యాలయం : సురభి ఆర్కేడ్, బ్యాంక్ వీధి, కోఠి, హైదరాబాద్-500001.
ఫోన్: 040-23468851. ఈ-మెయిల్: 0808sec@iobnet.co.in
టెండరు ప్రకటన
హైదరాబాద్, వరంగల్, విజయవాడ & విశాఖపట్నం రీజియన్లలోని బ్రాంచ్‌లలో నెట్‌వర్క్ బేస్డ్ సిసి టీవి సిస్టమ్స్ సరఫరా, అమర్చుట & నిర్వహణ కొరకు టెండర్లు ఆహ్వానిస్తున్నాము. పూర్తి వివరములు, విధివిధానం, నియమ & నిబంధనల కొరకు బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ https://www.iob.in/TenderDetails.aspx?Tendertype=Tender నందు లాగిన్ అవ్వగలరు. ఇరత వివరములకై సంప్రదించవలసిన మొబైల్ నెం.లు. విజయవాడ - 8500614618, విశాఖపట్నం - 9492389891, హైదరాబాద్ & వరంగల్ 8309519267. టెండరు సమర్పించుటకు ఆఖరి తేది : 05-01-2023 (17.00 గం.లలోపు)
సం/- చీఫ్ రీజనల్ మేనేజర్

హైదరాబాద్‌లో బాష్ స్మార్ట్ క్యాంపస్ ఏర్పాటు

- ప్రారంభించిన మంత్రి కెటిఆర్

ప్రజాశక్తి-హైదరాబాద్

రాయదుర్గంలోని సలర్‌పూరియా నాలేడ్జ్ పార్క్‌లో బాష్ కంపెనీ ఏర్పాటు చేసిన స్మార్ట్ క్యాంపస్‌ను మంత్రి కెటిఆర్ బుధవారం లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బాష్ అతిపెద్ద కంపెనీ అని పేర్కొన్నారు. న్యూ ఏజ్ మొబైల్స్, కార్లలోనూ సాఫ్ట్‌వేర్ రంగాల్లోనూ పెరుగుతోందన్నారు. ఆటోమోటివ్ రంగంలో బాష్ మరింత రాటుదేలుతుందని ఆశిస్తున్నామన్నారు. మొబిలిటీ వ్యాలీని సృష్టించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. క్వాల్‌కామ్ లాంటి సెమీ కండెక్టర్ కంపెనీలు హైదరాబాద్‌లో దూసుకువెళ్తున్నాయన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న దిలీప్ సింగ్

హార్ట్ ఫెయిల్యూర్ క్లినిక్స్‌ను తెరుస్తాం

- అజ్మార్డా టాబ్లెట్ ధర 50శాతం తగ్గింపు

ప్రజాశక్తి-హైదరాబాద్

హృదయ సంబంధిత వ్యాదులు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ విభాగంలో దేశ వ్యాప్తంగా ప్రత్యేకంగా హార్ట్ ఫెయిల్యూర్ క్లినిక్‌లను ఏర్పాటు చేయనున్నామని జెబి ఫార్మా డొమెస్టిక్ బిజినెస్ అధ్యక్షులు దిలీప్ సింగ్ తెలిపారు. హైదరాబాద్‌లో మీడియాతో బుధవారం ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో 50 నుంచి 80 క్లినిక్‌లను, దేశ వ్యాప్తంగా 300కు పైగా కేంద్రాలను తెరువాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వచ్చే కొత్త ఏడాది నుంచి నూతన క్లినిక్‌ను ఏర్పాటు చేయనున్నామన్నారు. దేశంలో 1.2 కోట్ల వరకు హృద్రోగులు ఉన్నారని అంచనా వేశారు. దీనికి సంబంధించి జెబి ఫార్మా తయారు చేసే అజ్మార్డా టాబ్లెట్ ధరను 50 శాతం తగ్గించి.. రూ.78 నుంచి రూ.40కి తీసుకొచ్చామన్నారు. దీంతో హృద్రోగులకు నెలకు రూ.2200 వరకు ఆదా కానుందన్నారు.

దక్షిణ మధ్య రైల్వేకు ఆరు అవార్డులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డుల్లో 2022 సంవత్సరానికిగాను దక్షిణ మధ్య రైల్వే ఆరు అవార్డులను అందుకుంది. బుధవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో విద్యుత్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులను అందజేశారు.

రవాణా రంగంలో కాచిగూడ, గుంతకల్, రాజమండ్రి, తెనాలి రైల్వే స్టేషన్లు, భవనాల రంగంలో గుంతకల్ రైల్వే హాస్పిటల్, విజయవాడ ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్‌కు అవార్డులు వచ్చాయి. అవార్డులు రావడంలో కీలక పాత్ర పోషించిన ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్ డివిజన్ల రైల్వే మేనేజర్లు సిబ్బందికి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అభినందనలు తెలిపారు.

లీఫ్‌తో హెచ్‌డిఎఫ్‌సి ఒప్పందం

ముంబయి : ప్రయివేటు రంగంలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లారెన్స్ సెండేల్ అగ్రో ప్రాసెసింగ్ ఇండియా (లీఫ్)తో పరస్పర ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా 4 లక్షల పైగా రైతులకు ఆర్థిక స్వాలంబన కల్పించనున్నట్లు ఆ బ్యాంక్ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల్లోని రైతులకు, వ్యవసాయ ఉత్పత్తిదారులకు పలు బ్యాంక్ సేవలను అందించనున్నట్లు తెలిపింది. ఆర్థిక సేవలు, మద్దతును అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల విజయవంతానికి కృషి చేయనున్నామని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆర్‌ఆర్‌బి అధికారి అనీల్ భవాని తెలిపారు.

హస్తినలో బిఆర్ఎస్

- జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కెసిఆర్
- అఖిలేష్ యాదవ్, కుమారస్వామి, తిరుమావళవన్ హాజరు
- బిఆర్ఎస్ కిసాన్ సెల్ అధ్యక్షునిగా గుర్నామ్ సింగ్

జాతీయ అధ్యక్షుడిగా సంతకం చేస్తున్న కెసిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఢిల్లీ కేంద్రంగా రాజకీయం నడపనున్నారు. బిఆర్ఎస్ ప్రస్థానానికి తొలి అడుగుపడింది. దేశ రాజకీయాలలో గుణాత్మక మార్పే లక్ష్యంగా ఢిల్లీ నడిబొడ్డున బిఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయం ఆవిర్భవించింది. దేశ రాజధానికి చేరిన తెలంగాణ అస్తిత్వ రాజకీయం నుంచి, భవిష్యత్తు జాతీయపాలనకు ముందడుగు పడింది. బుధవారం ఢిల్లీలోని సర్దార్ పటేల్ మార్గ్‌లో రోడ్డు నెంబర్ 5లో జాతీయ నేతల సమక్షంలో, సొంత పార్టీ నేతల కోలాహలం మధ్య జాతీయ భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) తాత్కాలిక జాతీయ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అట్టహాసంగా ప్రారంభించారు. జై భారత్.. జై బిఆర్ఎస్ అంటూ కార్యాలయ ప్రాంగణమంతా నినాదాలు హోరెత్తాయి. జాతీయ అధ్యక్షుడిగా తన తొలి సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగానే బిఆర్ఎస్ తరపున పలు నియామకాలను చేస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. కార్యాలయ ప్రారంభంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుతో పాటు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, తమిళనాడు విసికె పార్టీ అధ్యక్షుడు, ఎంపి తిరుమావళవన్, హర్యానా రైతు సంఘం అధ్యక్షుడు గుర్నాం సింగ్ చారుని, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

కోలాహలం మధ్య ఎగిరిన బీఆర్ఎస్ జెండా

ఢిల్లీలోని సర్దార్ పటేల్ మార్గ్‌లో పార్టీ జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు కెసిఆర్ మధ్యాహ్నం 12 గంటలకు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు కెసిఆర్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేదపండితులు ఫణిశశాంక శర్మ, గోపీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో చేపట్టిన రాజశ్యామల యాగం పూర్ణాహుతిలో సిఎం కెసిఆర్, సతీమణి శోభారాణి దంపతులు, ఎమ్మెల్సీ కవిత తదితరులు పాల్గొన్నారు. అనంతరం 12.37 గంటలకు కార్యకర్తల కోలాహలం మధ్య గులాబీ జెండాను కెసిఆర్ ఆవిష్కరించారు. ఆ తరువాత కెసిఆర్ చేతుల మీదుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యాలయం మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన తన ఛాంబర్‌లో కెసిఆర్ ఆసీనులయ్యారు. అఖిలేశ్ యాదవ్, కుమారస్వామి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షునిగా తొలి సంతకం చేసి, బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘంగా భారత్ రాష్ట్ర కిసాన్ సమితి (బిఆర్ఎస్ కిసాన్ సెల్)ను ఏర్పాటు చేశారు. కిసాన్ సెల్ అధ్యక్షునిగా హర్యానాలోని కురుక్షేత్రకు గుర్నామ్‌సింగ్ చారునిని నియమించారు. పార్టీ కార్యాలయ కార్యదర్శిగా రవి కొహార్‌ను నియమించారు. జాతీయ అధ్యక్షుని హోదాలో తొలి నియామక పత్రాలను కెసిఆర్ అందజేశారు. ఈ సందర్భంగా కెసిఆర్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపి నామా నాగేశ్వరరావు తన నివాసంలో ఏర్పాటు చేసిన విందుకు సిఎం కెసిఆర్‌తోపాటు ముఖ్య అతిథులు, ఇతర ప్రముఖులు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.

ఎంపవర్‌తో మెడిక్స్ గ్లోబల్ భాగస్వామ్యం

హైదరాబాద్ : గ్లోబల్ హెల్త్ మేనేజ్‌మెంట్ సంస్థ మెడిక్స్ మానసిక ఆరోగ్య సేవలను అందించే ఎంపవర్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దేశంలో మానసిక ఆరోగ్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకొచ్చే యోచనతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఇరు సంస్థలు ప్రకటించాయి. ఎంపవర్ చైర్‌పర్సన్ డాక్టర్ నీరజ్ బిర్లా, మెడిక్స్ గ్లోబల్ సిఇఒ, ఫౌండర్ సైగల్ అజ్‌మోన్ వర్చ్యువల్ మీడియా సమావేశంలో బుధవారం మాట్లాడారు. మానసిక ఆరోగ్య విభాగంలో అగ్రగామిగా ఉన్న ఎంపవర్‌లో 200 మందికి పైగా అనుభవజ్ఞులైన మానసిక ఆరోగ్య నిపుణులు ఉన్నారని పేర్కొన్నారు. వీరంతా ఎంపవర్‌తో భాగస్వామ్యం చేసుకోవడంతో పాటుగా ప్రపంచ శ్రేణి, గణనీయంగా నిరూపిత జోక్యపు సాంకేతికతలను ఉపయోగిస్తారని తెలిపారు. భారతదేశంపై అధికంగా దృష్టి సారించి 300 మందికి పైగా డాక్టర్లను నియమించుకున్నట్లు మెడిక్స్ తెలిపింది. ఒత్తిడి, ఆత్మన్యూనత, ఆందోళన, మూడ్ డిజార్డర్ల చుట్టూ ఉన్న అపోహలను తగ్గించే విధంగా ఈ భాగస్వామ్యం కృషి చేయనుందని ఇరు సంస్థల ప్రతినిధులు తెలిపారు.

'మాతా శిశు సంరక్షణ'లో రెండు జాతీయ అవార్డులు

- మిడ్ వైఫరీ వ్యవస్థకు ప్రత్యేక అవార్డు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాతా శిశు సంరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు జాతీయ స్థాయిలో మరోసారి గుర్తింపు లభించింది. గర్భిణుల సంరక్షణకు రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలు ఉత్తమమైనవని కేంద్ర ప్రభుత్వం ప్రశంసించింది. కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ ఢిల్లీలో నిర్వహిస్తున్న 'నేషనల్ మెటర్నల్ హెల్త్ వర్క్ షాప్' కార్యక్రమంలో భాగంగా తెలంగాణకు రెండు అవార్డులను ప్రకటించింది. మాతృ మరణాల నివారణకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ తీసుకుంటున్న చర్యలను కేంద్రం అభినందించింది. బుధవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర వైద్యారోగ్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున జాయింట్ డైరెక్టర్ (మెటర్నల్ హెల్త్) డాక్టర్ ఎస్.పద్మజ ఈ అవార్డును అందుకున్నారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిడ్ వైఫరీ వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు కురిపించింది. ఈ విధానంతో నాణ్యమైన ప్రసవ సేవలు గర్భిణులకు మరింతగా చేరువైనట్టు పేర్కొంది. రాష్ట్రంలో ప్రసవ సేవలను మరింత మెరుగు పరిచేందుకు ప్రభుత్వం దేశంలోనే తొలిసారి మిడ్ వైఫరీ వ్యవస్థను తీసుకొచ్చింది. ఎంపిక చేసిన నర్సులకు అత్యుత్తమ శిక్షణ అందించింది. ఇప్పటి వరకు శిక్షణ పొందిన 212 మంది మిడ్ వైఫరీలను 49 ఆస్పత్రుల్లో నియమించింది. వీరు గర్భిణులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, వ్యాయామం చేయించడంతో పాటు, మానసికంగా సంసిద్ధం చేయిస్తున్నారు. ప్రస్తుతం మరో 141 మంది శిక్షణ పొందుతున్నారు. వీరి సేవలు త్వరలోనే అందుబాటులోకి రానున్నారు. ఈ విధానం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. ఇక హైరిస్క్ ఉన్న గర్భిణులను గుర్తించడం, చికిత్స అందించడంలో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో తమిళనాడు ఉంది. మాతృమరణాలను పూర్తిగా తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం "ఎండింగ్ ప్రివెంటబుల్ మెటర్నల్ మోర్టాలిటీ" (ఇపీఎంఎం) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నది. హై రిస్క్ గర్భిణులను ముందుగా గుర్తించడం, వారిని నిరంతరం పరిశీలించడం, ఉత్తమ చికిత్స అందేలా రెఫర్ చేయడం కోసం వైద్య అధికారులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్‌ఎంలతో ప్రత్యేక విధానాన్ని అభివృద్ధి చేసింది.

మంత్రి హరీశ్ రావు హర్షం

రాష్ట్రంలో అమలు చేస్తున్న మాతా శిశు సంరక్షణ చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని మంత్రి హరీశ్ రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ట్వీట్ చేశారు. మరో రెండు కేంద్ర ప్రభుత్వ అవార్డులు రావడం మా వైద్య సిబ్బంది పనితీరుకు నిదర్శనం.

ఇంటి స్థలం దక్కేంతవరకూ పోరాడుతాం

- ఇల్లు లేని నిరుపేదలు కలెక్టరేట్ ముట్టడి
- పరిశీలించి అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం: ఆర్‌డిఒ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఇళ్లు లేని నిరుపేదలు తమకు ఇల్లు స్థలాల ఇచ్చేంత వరకూ ప్రజాసంఘాలు, సిపిఎం అండతో ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని నిరుపేదలు స్పష్టం చేశారు. జనగామ జిల్లాలోని లింగాల ఘన్‌పూర్ మండలం నెల్లుట్ల గ్రామ శివారులోని ఏడెకరాల ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నెల్లూట్ల, పటేల్ గూడెం, చిన్న మడూర్, వడిచర్ల, రామరాజుపల్లి, సింగరాజుపల్లి, పెద్దమడూర్ పది గ్రామాలతో పాటు జనగామ పట్టణంలోని ఆయా వార్డుల్లోని ఇల్లు లేని నిరుపేదలు ప్రజా సంఘాల పోరాట వేదిక, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు.

అంతకుముందు సూర్యాపేట రోడ్డుకు ఆనుకొని ఉన్న నెల్లూట్ల శివారు ప్రభుత్వ స్థలం నుంచి గ్రామం మీదుగా ఆర్‌టిసి కాలనీ, జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా స్థానిక కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బైఠాయించిన నిరుపేదలు ఇళ్ల స్థలాలు కేటాయించేంతవరకు ఆందోళన విరమించబోమని భీష్మించుకు కూర్చున్నారు. దాంతో ఆ ప్రాంతమంతా సుమారు మూడు గంటల పాటు నిరుపేదల నినాదాలతో మార్మోగింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఎసిపి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సిఐలు శ్రీనివాస్, సంతోష్ కుమార్, నాగబాబులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు ఎండి అబ్బాస్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ భూములను కాపాడటంలో భాగంగా నిరుపేదలు చేస్తున్న భూమి, ఇళ్లస్థలాల పోరాటం రాజ్యాంగ బద్ధమైన పోరాటమని స్పష్టం చేశారు.

పేద, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం చేస్తున్న ఉద్యమాలకు సిపిఎం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వాలు ప్రజలకు చేసిన వాగ్దానాలను మర్చిపోవడం మూలంగానే ప్రజలు ప్రత్యక్షంగా పోరాటంలోకి దిగుతున్నారన్నారు. ఇప్పటికే జిల్లాలో, రాష్ట్రవ్యాప్తంగా వందలాది ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయని, మిగిలినటువంటి భూములనూ దక్కించుకోవడం కోసం పేదలు చేస్తున్న ఈ న్యాయమైన పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి వారికి ఇండ్ల స్థలాలు, ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ధర్నా విషయాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆర్‌డిఒ మధుమోహన్‌ను ధర్నా వద్దకు పంపించగా.. ఆయనకు పేదలు, నాయకులు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ.. నెల్లుట్ల-పటేల్ గూడెం శివారులో పేదలడుగుతున్న భూమి ప్రభుత్వానిదేనని, అది పేదలకే చెందుతుందని ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అర్హులను పరిశీలించి నిబంధనల మేరకు ఆ స్థలాన్ని పేదల ఇళ్ల స్థలాలకు కేటాయిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగానికి సంఘం నాయకులు, పేదలు ధన్యవాదాలు తెలియజేశారు.

సాధ్యమైనంత తొందరగా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ధర్నాలో వ్యకాస జిల్లా కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోటి దేవదానం, బొట్ల శేఖర్, వ్యకాస నాయకులు గంగాపురం మహేందర్, వెన్నపూస కుమార్, పుతకనూరి ఉపేందర్, ప్రజా సంఘాల నాయకులు సాంబరాజు యాదగిరి, పొదల నాగరాజు, మునిగల రమేష్, బోడ నరేందర్, జోగు ప్రకాష్, పల్లేరుల లలిత,బొడ్డు కరుణాకర్, భూ పోరాట కమిటీ నాయకులు, వందలాది మంది పేదలు పాల్గొన్నారు.

17 నుంచి ఎస్‌బిఐ ప్రాపర్టీ షో

- ప్రాసెసింగ్ ఫీజు మినహాయింపు
- గృహ రుణాల్లో మేమే రారాజు..
- బిల్డర్స్ సెగ్మెంట్‌లోనూ టాప్
- హైదరాబాద్ సర్కిల్ సిజిఎం వెల్లడి

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

ప్రభుత్వ రంగంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) హైదరాబాద్‌లో ప్రాపర్టీ షోను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నెల 17, 18 తేదిల్లో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో దీన్ని ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ (సిజిఎం) అమిత్ జింగ్రాన్ వెల్లడించారు. కోటిలోని ఎస్‌బిఐ ఎల్‌హెచ్‌ఒ కార్యలయంలో ఎన్‌డబ్ల్యు-1 జిఎం మంజూ శర్మ, సిసిజిఆర్‌ఒ జిఎం జి రమేష్‌తో కలిసి జింగ్రాన్ మీడియాతో మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు సాగనున్న ఈ ప్రదర్శనలో 70 మంది పెద్ద బిల్డర్లు తమ 300 పైగా ప్రాపర్టీలను ప్రదర్శనకు ఉంచనున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని కొనుగోలుదారులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ ప్రాపర్టీ షోలో నివాసాలను కొనుగోలు చేసే వారికి రుణాలపై ప్రాసెసింగ్ ఫీజును మినహాయించనున్నట్లు జింగ్రాన్ తెలిపారు. గృహ రుణాలపై వడ్డీ రేట్లు 8.40 శాతం నుంచి ప్రారంభమవుతాయన్నారు. ఇతర బ్యాంక్‌లతో పోల్చితే తాము చౌక రుణాలను ఆఫర్ చేస్తున్నామన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న జిఎం మంజూ శర్మ, సిజిఎం జింగ్రాన్ (మధ్యలో), జిఎం రమేష్

గృహ రుణాల విభాగంలో హైదరాబాద్ సర్కిల్ 25 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉందన్నారు. ఈ విభాగంలో తామే మార్కెట్ రారాజుగా ఉన్నామని జింగ్రాన్ వెల్లడించారు. దేశంలో ఎస్‌బిఐ రూ.6 లక్షల కోట్ల గృహ రుణాలను జారీ చేయగా.. తమ సర్కిల్ ఇందులో రూ.50వేల కోట్ల పైగా వాటా కలిగి ఉందన్నారు. ప్రస్తుత ఏడాదిలో బిల్డర్ రుణాల విభాగంలో రూ.220 కోట్ల రుణాలు జారీ చేశామన్నారు. మరో రూ.600 కోట్లు ప్రక్రియలో ఉన్నాయన్నారు. బిల్డర్లకు సంబంధించి 403 ప్రాజెక్టులతో ఒప్పందాలు ఉన్నాయన్నారు. ఈ పరిశ్రమలో ఎస్‌బిఐనే పోటీ వడ్డీ రేట్లతో రుణాలు అందిస్తుందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.12,000 కోట్ల విలువ చేసే 21,714 గృహ, టాప్ అప్ రుణాలను జారీ చేశామన్నారు. ద్వితీయ శ్రేణి పట్టణాల్లోనూ విస్తరణపై దృష్టి పెట్టామని.. ఇందుకోసం వచ్చే కొన్ని నెలల్లో 10 ప్రాసెసింగ్ సెల్‌లను తెరువనున్నామని తెలిపారు.

రూ.78 కోట్లు సీజ్..

- నోహిరా షేక్ ఆస్తులను జప్తు చేసిన ఇడి
- ఇప్పటికే రూ.300 కోట్ల ఆస్తుల స్వాధీనం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

డిపాజిటర్ల నెత్తిన వేల కోట్ల రూపాయల కుచ్చు టోపి తొడిగిన కిలాడీ నోహిరా షేక్‌కు చెందిన రూ.78 కోట్ల స్థిర, చరాస్థులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు బుధవారం జప్తు చేశారు. ఇడి వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. గతంలో దాదాపు ఐదు వేల కోట్ల రూపాయల మేరకు ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించి అందుకు ప్రతిగా వందకు 36 రూపాయల చొప్పున అధిక వడ్డీని చెల్లిస్తామని చెప్పి బోర్డు తిప్పేసిన నోహిరా షేక్‌ను 2018లో నగర సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆమె మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఇడి ఈ కేసు దర్యాప్తును చేపట్టింది. దర్యాప్తును కొనసాగించిన ఇడి అధికారులు ఇప్పటి వరకు నోహిరా షేక్‌కు చెందిన దాదాపు రూ.300 కోట్ల ఆస్తులను తెలంగాణ, ఆంధ్రతోపాటు తమిళనాడు, కర్ణాటక, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో జప్తు చేశారు. ఈ కిలాడీ మరి కొన్ని డొల్ల కంపెనీలలో పెట్టుబడులు పెట్టారనే సమాచారంతో దర్యాప్తును ముందుకు కొనసాగించారు. దర్యాప్తులో తాజాగా కోల్‌కతా, బెంగళూరు ప్రాంతాల్లో సాయిరా స్వాత్ టెక్నో కంపెనీపై ఇడి సోదాలు నిర్వహించగా నోహిరా షేక్‌కు చెందిన అనుబంధ సంస్థ ఎస్.ఎ బిల్డర్స్ నుంచి రూ.41 కోట్లను ఈ సాయిరా స్వాత్‌లో పెట్టుబడులు పెట్టినట్టు తేలింది. నోహిరా షేక్ గతంలో హైదరాబాద్‌లోని ఎస్.ఎ బిల్డర్స్‌కు ఆస్తులు కొనుగోలు చేయాలని రూ.148 కోట్లను బదిలీ చేసింది. ఎస్ఎ బిల్డర్స్ మాత్రం టోలి చౌకీ ప్రాంతంలో రూ.70 కోట్ల విలువైన ఆస్థులను మాత్రమే కొనుగోలు చేసి, మిగతా రూ.78 కోట్లను ఎస్.ఎ యాజమాన్యం తన వద్ద ఉంచుకుంది. ఈ మేరకు సమాచారం సేకరించిన ఇడి అధికారులు ఎస్.ఎ బిల్డర్స్ కార్యాలయంపై దాడులు జరిపి రూ.78 కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులను స్వాధీనపర్చుకున్నారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్టు ఇడి అధికారులు తెలిపారు.

వైజ్ఞానిక సాంకేతిక రంగాలతోనే దేశ ప్రగతి సాధ్యం

- విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వైజ్ఞానిక, సాంకేతిక పరిజ్ఞానం ద్వారానే దేశ ప్రగతి సాధ్యమని, యూనివర్సిటీ విద్యార్థులు పరిశోధన రంగం వైపు దృష్టి సారించి గొప్ప వైజ్ఞానికవేత్తలు కావాలని విజ్ఞానదర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ అన్నారు ఎస్ఎఫ్ఐ జాతీయ 17వ మహాసభ సందర్భంగా ఒయు ఆర్ట్స్ కళాశాల ఎదుట బుధవారం రాత్రి విజ్ఞాన దర్శిని, సైంటిఫిక్ యూత్ ఫోర్స్ ఓయూ వారి ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై అవగాహన, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు మూఢనమ్మకాలను, బాబాలను నమ్మొద్దని సూచించారు. విజ్ఞానం పెరుగుతున్న వేళ మూత్రం తాగించడం లాంటి ఘటనలు జరగడం ఏంటని ప్రశ్నించారు. మానవులను క్రూరత్వంలోకి నెట్టేస్తూ కొందరు పబ్బం గడుపుకోవడం బాధాకరమన్నారు. నేడు యూనివర్సిటీల్లో జోతిష్యం, భూత వైద్య కోర్సులు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గ్రామాల్లో ప్రతి విద్యార్థీ సైన్స్ వికాసానికి, మూఢనమ్మకాల నియంత్రణ కోసం కృషి చేయాలని సూచించారు. ఈ ప్రదర్శన సందర్భంగా పలువురు మంటలను మింగటం, అంటించుకోవడం, రాసుకోవడం, మంటలపై నడవడం, నీళ్లతో మంటలు వెలిగించడం, గాజు పెంకులపై నడవడం, నాలుకకు త్రిశూలం గుచ్చుకోవడం వంటి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో విజ్ఞానదర్శిని నేతలు శోభారాణి, విష్ణువర్ధన్, విష్ణు, సైంటిఫిక్ యూత్ పోర్స్ ఒయు నేతలు యస్కార్, మహేష్, సాగర్, ఎస్ఎఫ్ఐ ఒయు అధ్యక్షుడు ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు సాయి కిరణ్, సహాయ కార్యదర్శి అనంతు శర్మ, స్నేహిత, శ్రావణి, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్ఇపితో విద్యావ్యవస్థకు విఘాతం

- అంగన్‌వాడీలకు పెనుప్రమాదం
- ఎస్ఎఫ్ఐ తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి నిరుబన్ చక్రవర్తి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర ప్రభుత్వ తీసుకొస్తున్న నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ (ఎన్ఇపి)తో విద్యావ్యవస్థకు విఘాతం కలుగుతోందని ఎస్ఎఫ్ఐ తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి నిరుబన్ చక్రవర్తి అన్నారు. నూతన విద్యావిధానం పాలసీతో తమిళనాడు రాష్ట్రంలో ప్రాథమిక విద్యలో కీలకమైన అంగన్‌వాడీలు పెను ప్రమాదంలో పడతాయని, మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలకు హాజరైన నిరుబన్ ప్రజాశక్తి ప్రతినిధికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. తమిళనాడు రాష్ట్రంలో కమ్యూనిస్టు నాయకులు విద్యాభివృద్ధికి చేసిన కృషి, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు ఇస్తున్న ప్రాధాన్యంతో ప్రభుత్వ విద్యావ్యవస్థ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మెరుగ్గా ఉందని చెప్పారు. తమిళనాడులో 45 వేల ప్రభుత్వ పాఠశాలలు, 174 ప్రభుత్వ కళాశాలలు, 3054 ప్రభుత్వ హాస్టల్స్ ఉన్నాయని తెలిపారు. అయితే విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి ఇంకా జరగాల్సి ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 16 రకాల వస్తువులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని చెప్పారు. ప్రభుత్వ హాస్టల్స్‌లో చదువుకునే పాఠశాల స్థాయి విద్యార్థులకు రోజుకి రూ.32, కళాశాల విద్యార్థులకు రోజుకు రూ.37 మెస్ ఛార్జీల కింద ఆ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. ఇంటర్ తర్వాత ఉన్నతవిద్య అభ్యసించే విద్యార్థుల సంఖ్య జాతీయ స్థాయిలో 26శాతం ఉంటూ అదే అమిళనాడులో 51శాతంగా ఉందని వివరించారు. నూతన విద్యా విధానం తమిళనాడు విద్యార్థులకు, అక్కడ విద్యావ్యస్థకు తీరని నష్టం కలగజేస్తోందని ఆయన పేర్కొన్నారు. అటువంటి నష్టాలను అంచనావేసిన తర్వాతే ఎన్‌పిఎ వద్దని ఎస్ఎఫ్ఐ పలు దఫాలుగా పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్), సెంట్రల్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (క్యూట్)లకు వ్యతిరేకంగా తమిళనాడులో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించామని, నీట్ ను వ్యతిరేకిస్తూ తమిళనాడు అసెంబ్లీ రెండు సార్లు తీర్మానం చేసిందని నిరుబన్ గుర్తుచేశారు. నూతన విద్యావిధానం, నీట్, క్యూట్‌లకు తమిళనాడు ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని చెప్పారు. యూనివర్సిటీల్లో ఛాన్సలర్లు అవసరంలేదని ఏడు నెలల క్రితమే తమిళనాడు క్యాబినెట్ తీర్మానంచేసిందని గుర్తు చేశారు. ప్రస్తుత విద్యావ్యవస్థను మరింత పటిష్టం చేసుకుంటూ నూతన విద్యావిధానాన్ని అడ్డుకోవడమే తమముందున్న తక్షణ కర్తవ్యమని నిరుబన్ చక్రవర్తి వెల్లడించారు.

నాటకంలోని ఓ దృశ్యం

మానవీయ విలువలకు దర్పణం ఒక అనోఖా రూప్ కథ

ప్రజాశక్తి కల్చరల్

నాటకంలో నాటకం రంగస్థలంపై భిన్న ప్రయోగం. 14 వ శతాబ్ది లోని చైనీస్ రచయిత బ్రేచిట్ రచించిన కథకు అనుకీకరణంగా స్వప్న మండల్ తెలుగు, కన్నడ ద్విభాషాలలో ఒక అనోఖా రూప్ కథ చాలక్ సర్కిల్ నాటకం సికింద్రాబాద్‌కు చెందిన సూద్రక నాటక సంస్థ ప్రదర్శించారు. రవీంద్రభారతి ప్రధాన వేదిక పైఅభినయ థియేటర్ ట్రస్ట్ నిర్వ్యహణ లోభాషా సాంస్కృతిక శాఖ, దక్షిణ ప్రాంత సంస్కృతిక కేంద్రం సౌజన్యంతో జరుగుతున్న, జాతీయ నాటకోత్సవాలు బుధవారం ముగిసాయి. ఒక అనోఖ్ రూప్ కథ నాటకంలో నాటకంగా సాగె కథలో ఒక పాత్ర ప్రేమ, స్వార్ధం, మానవ సంబంధాలు గురించి నాటకీయ విధంగా మాట్లాడుతుంది. పిల్లలు తల్లుల బంధం ధనవంతులు పేదలు తేడా ఉండదని మానవత్వం చిగురించిన చోట కషి శ్రమకు తగిన గుర్తింపు లభించిస్తుందన్న సందేశంతో నాటకం ముగుస్తుంది ముఖ్య అతిధిగా కేంద్ర నేర పరిశోధక శాఖ విశ్రాంత ఉన్నతాధికారి నాగేశ్వరరావు పాల్గోని బహు భాషా నాటకాలు జాతీయ సమైఖ్యత చాటుతాయన్నారు. అధ్యక్షత వహించిన సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ నాటక పస్థిరక్షణకు అభినయ సంస్థ కృషి విశేషమని శ్రీనివాస్ ను అభి నందించారు మెట్రో పత్రిక సంపాదకుడు క్రోసూరు సుబ్బారావు తదితరులు సభలో పాల్గొన్నారు

పద్య ప్రక్రియ తెలుగు భాషకే పరిమితం

ప్రజాశక్తి కల్చరల్

పద్య ప్రక్రియ మరే ఇతర భాషా సాహిత్యాలలోను లేని తెలుగులో మాత్రమే ఉన్న అరుదైన విశేషమని తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వహకుడు డాక్టర్ ప్రసాద్ తోటకూర అన్నారు. ఈ సాహితీ ప్రక్రియను పరిరక్షించుకొంటూ ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత నేటి యువతరం వారిదేనన్నారు.ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా సాహిత్య విభాగం తానా ప్రపంచ సాహిత్య వేదిక ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు విభాగం నిర్వ్యహణలో కళాశాల ఆడిటోరియంలో మహోన్నతం మన పద్యం శీర్షిక న విద్యార్థిపద్య గాన సభలోముఖ్య అతిధిగా ప్రసాద్ పాల్గోని నందీ ప్రస్తావన ప్రసంగం చేసారు పద్యం నడత నేర్పుతుందని నీతి ధర్మం బోధిస్తోందని వివరించారు. వేమన, సుమతీ శత కాలు ఎన్నో మానవీయ విలువలు కూడి వున్నారని ఇప్పుడు అవి నేర్పే వారు నేర్చుకునే వారు లేక పోవడం నేటి సమాజంలో జరుగుతున్న వింత పోకడలు కారణంమని అన్నారు. పద్యం ఏకాగ్రత, ధారణ శక్తి,జ్ఞాపక ప్రతిభతోపాటు భాష పై పట్టు పెంచుతుందని అన్నారు ప్రముఖ రంగస్థల కళాకారుడు గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ పౌరాణిక నాటక పద్యాల లో జీవన విలువలు ఉన్నాయని అన్నారు. ఆయన పలు పద్యాలు రసవత్తరంగా గానం చేశారు. అనంతరం విద్యార్థులు తమ గాన ప్రతిభ ప్రదర్శించారు. డాక్టర్ కోయ కోటేశ్వరరావు, డాక్టర్ నీరజ కార్యక్రమం నిర్వహించగా అవధానం సుజాత అనంత లక్ష్మి వంశీ రామ రాజు తదితరులు పాల్గొన్నారు.